హైదరాబాద్ వార్త



## అహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన జరగాలి

**- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి తలసాని

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** అహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరగాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం పద్మారావునగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. మంత్రి తలసాని విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఉపాధ్యాయులు పాఠాలు మంచిగా చెబుతున్నారా... భోజనం బాగుంటుందా అంటు ఆరా తీశారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు నిర్మించాలన్నారు. పాఠశాలలో వివిధ తరగతి గదులలో వేసిన కలర్స్‌ను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం 7200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని చెప్పారు. మొదటి విడతలో 35 శాతం పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రివెంటన జిల్లా విద్యాధికారిణి రోహిణీ, కార్పొరేటర్ హేమలత, పద్మారావునగర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,చిరంజీవి, పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, ఏసూరి మహేష్, పాల్గొన్నారు.

# అవగాహన లోపం ..ఆధరణ నామమాత్రం

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాయంత్రం ఓపికి నామమాత్రం**
**500 నుంచి 1000 వరకు వస్తున్న రోగులు**
**సాయంత్రం ఓపికి 50నుంచి 100 దాటట్లేదంటున్న డాక్టర్లు**
**ప్రజల్లో అవగాహన లేకపోవడమేనంటున్న ఆరోగ్యనిపుణులు**




**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** గ్రేటర్‌తో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చే వారికోసం నగరంలోని వివిధ ప్రభుత్వం ఆసుపత్రుల్లోరాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఈవెనింగ్ ఓపిని ప్రారంభించింది. అయితే ప్రజల్లో అవగాహన లేకనా ..ఆసమయంలో అవసరం లేకనో కానీ మార్నింగ్ ఓపితో పోలిస్తే సాయంత్రం రోగులు నామమాత్రంగానే ఉంటున్నారు. దీంతో సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు ఆయా ఓపి బ్లాక్‌కు ఖాళీగా కనిపిస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కొన్ని సార్లు వైద్యం అందక ఆలస్యం అవుతుందని ..రిపోర్టులకోసం మరుసటిరోజు వరకు ఆగాల్సి వస్తుందని గత జూలై నెలలో టీచింగ్ ఆసుపత్రుల్లో సాయంత్రం ఓపిలను ప్రారంభించింది. అయితే ఆయా ఆసుపత్రుల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపి సేవలు రద్దీగా కనిపిస్తున్నా సాయంత్రం మాత్రం నామమాత్రంగానే ఉంటుంది. పొద్దునపూట వందల సంఖ్యలో వస్తుంటే సాయంత్రం పదులసంఖ్యలో కూడా రావడం లేదు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ తోపాటు అన్ని మెటర్నిటీ హాస్పిటల్స్‌లో సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు ఓపి సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈసమయంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, గైనకాలజీ, పిడియాట్రిక్, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ అందుబాటులో ఉంటున్నారు. అయితే హాస్పిటళ్లలో డాక్టర్లు ఉంటున్నా...పేషెంట్లు మాత్రం ఎక్కువగా రావడం లేదని పలువురు డాక్టర్లు చెబుతున్నారు. ఇందుకు కారణం ప్రజల్లో ఈవినింగ్ ఓపి ఉందన్న విషయం ఎక్కువ మందికి తెలియకపోవడమేనని అభిప్రాయపడుతున్నారు. ఆసుపత్రి వద్ద బ్యానర్లు కట్టి ప్రచారం చేస్తున్నా ..జిల్లా నుంచి వచ్చే వారికి పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం, ఉదయం అలవాటుతోఎప్పటిలాగే వచ్చిపోవడం జరుగుతుందని చెబుతున్నారు.

**అన్నిచోట్లా అంతే :** పెద్దసుత్రుల్లో ఉదయం ఓపికి 700 నుంచి 1000మంది వరకు వస్తున్నారు. వీరిలో గ్రేటర్ నుంచి వచ్చేవారితోపాటు ఇతర జిల్లాల ప్రజలు ఉంటున్నారు. అందరికీ ఉదయం ఓపి అలవాటుగా మారడంతో ఉదయమే వచ్చి ఎంతకష్టమైనా ఉండి చెకప్ చేయించుకుని వెళ్తున్నారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌తోపాటు అన్ని మెటర్నిటీ హాస్పిటళ్లలో ఇదే పరిస్థితి ఉంది. గతంలో మధ్యాహ్నం 12.30 వరకు ఉదయం ఓపి అందుబాటులో ఉండేది. దీన్ని 2గంటల వరకు పెంచడంతో ఆసమయంలో వచ్చివెళ్తున్నారు. అలాగే ఏదైనా అత్యవసరం ఉంటే ఎమర్జెన్సీ బ్లాక్‌లకు వస్తున్నారని దీంతో సాయంత్రం ఓపి నామమాత్రంగానే ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధి

**- 5 ఎస్కలేటర్లు, 9 లిఫ్టుల ఏర్పాటు**
**- రెండు దశల్లో పనుల పూర్తికి కార్యాచరణ**
**- ఈ ఏడాది కేంద్ర రైల్వే బడ్జెట్‌లో నిధులు కేటాయింపు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** రైలు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే పలు చర్యలు తీసుకోనుంది. ప్రయాణికుల డిమాండ్ మేరకు తాజాగా శాటిలైట్ టెర్మినల్స్‌ను అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మరియు దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం గలసికింద్రాబాద్ లో రైలు వినియోగదారులకు మూడు ప్రధాన టెర్మినల్లు అయిన సికింద్రాబాద్, కాచిగూడ, మరియు హైదరాబాద్ కేంద్రంగా దమ రైల్వే సేవలందిస్తున్నాయి. ఈ మూడు స్టేషన్లు భారీ స్థాయిలో రైళ్ల రాకపోకల కారణంగా చాలా రద్దీగా ఉంటున్నాయి. ఈ స్టేషన్ల టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి గ్రేటర్ హైదరాబాద్ నగరం లో పశ్చిమ దిశగా ఉన్న లింగంపల్లి స్టేషన్‌ను టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేసిన దక్షిణ మధ్యరైల్వే మరిన్ని టెర్మినల్స్ అవసరాన్ని గుర్తించింది. హైదరాబాద్ మరియూ సికింద్రాబాద్ జంట నగరాల్లో రైల్వే మౌళిక సదుపాయాలను మరింత పటిష్టపరిచేందుకు మరియు ప్రస్తుత టెర్మినళ్లలో రద్దీ నివారణకు నగరంలోని తూర్పు వైపు గల చర్లపల్లి స్టేషన్‌ను శాటిలైట్ రైల్వే టెర్మినల్‌గా అభివృద్ధి పరచాలని ప్రాళికలను రూపొందించుకుంటోంది. దమ రైల్వే అభ్యర్థన మేరకు రైల్వే బోర్డు 2016-17 సంవత్సరంలో తదనుగుణంగా ఈ ప్రాజెక్టును మంజూరు చేసింది. చర్లపల్లి రైల్వే స్టేషన్ గ్రేటర్ హైదరాబాద్ నగరానికి నడిబొడ్డున ఉండడమే కాకుండా చర్లపల్లికి ఇటీవల ప్రజానీకం రాక పోకల సంఖ్య పెరుగుతూ వస్తోంది. చర్లపల్లి చుట్టు పక్కల కూడా అధిక జన సాంద్రత గల పలు నివాసిత కాలనీల సంఖ్య కూడా పెరుగుతూ వస్తుండడంతో చర్లపల్లి స్టేషన్‌ను శాటిలైట్ రైల్వే టెర్మినల్‌గా అభివృద్ధి చేయాల్సి వస్తోందని దక్షిణ మధ్య రైల్వే భావిస్తోంది. కాగా చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు ఔటర్ రింగ్ రోడ్డుతో నేరుగా అనుసంధానం ఉండడం, ప్రభుత్వ, ప్రైవేటు రవాణా రెండింటికీ ఎంతో సౌకర్యంగా ఉండడంతో శాటిలైట్ రైల్వే టెర్మినల్ ఆవశ్యత తప్పని సరి అవుతోంది. ఇటు ఎంఎంటిఎస్ - 2 ప్రాజెక్టులో భాగంగా చర్లపల్లి స్టేషన్ అవతల ఉండే ఘట్‌కేసర్ వరకు కూడా సనత్‌నగర్‌తో అనుసంధానిస్తూ చేపట్టిన సబర్బన్ నెట్‌వర్క్ విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయి. మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా విస్తరించిన యాదాద్రికి ఇటీవల భక్తుల తాకిడి పెరగడంతో యాదాద్రి వరకు రైల్వే విస్తరణ అనివార్యమవుతోంది. దీనికి అదనంగా ఈ టెర్మినల్ నుండి నేరుగా ప్రైవేటు ట్రైన్ సర్వీసులను ప్రారంభించాలనే ప్రతిపాదన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ టెర్మినల్ పూర్తయితే 25 జతల రైళ్ల రాకపోకలను నిర్వహించేందుకు వీలు కలుగనుంది. ఈ ఏడాది కేంద్ర రైల్వే బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చేయడంతో టెండర్లన్నీ ఖరారు చేయడం కూడా జరిగిందని రెండు దశల్లో పనులు పురోగతిలో ఉన్నాయని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

**జులై 2023 కల్లా మొదటి దశ పనులు :** కాగా చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద శాటిలైట్ టెర్మినల్‌ను అభివృద్ధి చేసేందుకు రెండు దశల్లో పనులు చేపట్టనున్నారు. జులై 2023 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేయనున్నారు. మొదటి దశలో భాగంగా ఇందులో 4 నూతన హైలెవల్ ప్లాట్ ఫారాలు, 24 కోచ్‌ల పొడవు మేర ఒక ప్లాట్ ఫారం అభివృద్ధి చేయనున్నారు. ఇంకా ప్రస్తుత ప్లాట్ ఫారం ఎత్తు పెంచడంతో పాటు మరింతగా విస్తరణ చేయనున్నారు. ఇందుకోసం షంటింగ్ నెక్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. అన్ని ప్లాట్ ఫారాలపై నీటి వసతి ఏర్పాట్లు అలాగే 8 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లాంటి పనులు చేపడుతున్నారు. ఇప్పటికే అవసరమైన మేరకు మురుగు పారేందుకు లైన్లను ఏర్పాటు చేసి కాంక్రీట్ ఆప్రాన్‌ను ఏర్పాటు చేస్తారు. మురుగు, నీటి పారిశుద్ధ్య ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు.

**రెండో దశలో :** రెండో దశ పనులు ఫిబ్రవరి 2024లోగా పూర్తి చేయనున్నారు. నూతన రైల్వే స్టేషన్ భవనం నిర్మాణం, స్టేషన్ ఆవరణ అభివృద్ధి, సిసి అప్రోచ్ రోడ్డు ఏర్పాటు వంటివి చేపడతారు. అలాగే ఐఓహెచ్ షెడ్ నిర్వహణ చేపట్టి రెండు ఫూట్ ఓవర్ బ్రిడ్జ్ (2 పాద చారుల వంతెనలు) నిర్మాణం చేపట్టడమే కాకుండా మరో 5 ఎస్కలేటర్లు, 9 లిఫ్టులను ఏర్పా టు చేసేందుకు దక్షిణ మధ్య చర్యలు తీసుకుంటోంది. రైళ్లను ఎప్పటికప్పుడు శుభ్ర పరిచేందుకు ఆటో మెటిక్ కోచ్ వాషింగ్ ప్లాంట్‌తో పాటు 4 ఫిట్ లైన్లు, 1 బయో టాయిలెట్ల షెడ్ నిర్మాణం చేపట్టనున్నారు.

## హైదరాబాద్ శివార్లలో తాళం వేసిన ఇంట్లో చోరీ

**రూ.12.70 లక్షల సొత్తు అపహరణ**

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర శివార్లలో భారీ చోరీ జరిగింది. తాళం వేసిన ఓ ఇంటిని లక్ష్యంగా చేసుకొన్న గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు బద్దలు కొట్టి 40 తులాల బంగారు, 25 తులాల వెండి ఆభరణాలతో పాటు 12 విలువైన చేతి గడియారాలు, రూ.15ల నగదును అపహరించారు. వీటి విలువ సుమారు రూ.12.70 లక్షలు ఉంటుంది. ఇంటి యజమాని కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల శుభకార్యానికి వెళ్ళి వచ్చే సరికి దొంగలు ఇంటిని గుల్ల చేయడం గమనార ్హం. ఘటనా స్థలాన్ని పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించి నిందితుల కోసం పోలీసు బృందాలను రంగంలోకి దించారు. స్థానికంగా తీవ్ర కలకలం రేకెత్తించిన ఈ సంఘటకు మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ మద్దిమహేం దర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ సమీపం లోని షరీఫ్‌నగర్‌లో నివసించే వ్యాపారి మహమూద్ అలీ (38) సైదాబాద్‌లోని బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండడంతో బుధవారం మధ్నాహ్నం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్ళాడు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం బద్ధలు కొట్టి లోన ఉన్న బీరువాలు తెరిచి బంగారం, వెండి ఆభర ణాలు, రిస్ట్ వాచీలు, రూ.15 వేల నగదును దొంగిలించి పరారయ్యారు. అయితే అదే రోజు రాత్రి 8.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చిన అలీ ప్రధాన తలుపు తెరిచి ఉండడాన్ని గమనించి లోనికి వెళ్ళి చూడగా ఇంట్లో దొంగలు పడి దోచుకున్నారని గ్రహించాడు. ఈ మేరకు మీర్‌పేట్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎల్‌బినగర్ డిసిపి సంప్రీత్ సింగ్, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డిలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆధారాల కోసం క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దిగాయి. స్థానికంగా ఉన్న సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డిసిపి సంప్రీత్ సింగ్, ఎసిపి పురుషోత్తంరెడ్డిలు

## స్నో వరల్డ్ ప్రాంగణంలో దుకాణాలు సీజ్ చేసిన పర్యాటకశాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** లోయర్ ట్యాంక్‌బండ్‌లోని స్నోవరల్డ్ ప్రాంగణంలోని దుకాణాలను గురువారం పర్యాటకశాఖ అధికారులు సీజ్ చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం లీజ్ రెంట్ చెల్లించనందుకు ండిటిఎస్‌టిడిపి, పర్యాటక శాఖ అధికారులు, ఎస్టేట్ ఆఫీసర్ ఆదేశాలతో దుకాణాలు సీజ్ చేసినట్లు తెలిపారు. స్నోవరల్డ్ మేనేజ్‌మెంట్ 16కోట్ల 70లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా స్పందించడకపోవడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అక్కడ టిఎస్‌టిడిసి సిబ్బందిని సెక్యూరిటీగా పెట్టారు.

## గచ్చిబౌలిలో రోడ్డు ప్రమాదం

**- ద్విచక్రవాహనదారుడి మృతి**

**గచ్చిబౌలి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** వినాయక చవితి పూజలకు హాజరై తిరిగి వస్తున్న ఓ ద్వి చక్రవాహనదారుడు కారు ఢీకొట్టడంతో మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ గోన సురేష్ కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదా వరి జిల్లా కాకినాడ పరిధిలోని గుడారిగుంట గ్రామానికి చెందిన కడలి శ్రీనివాసరావు(52) బ్రతుకుదెరువు కోసం గతకొన్ని సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చాడు. కొండాపూర్ పోలీస్ బెటాలియన్ సమీపంలోని ఇంట్లో నివాసం ఉంటూ నానక్‌రాంగూడలోని నిర్మాణంలో ఉన్న శ్రీ బాలాజీ ఇన్ఫ్రా ఇండియా లిమిటెడ్ సంస్థలో స్టోర్ ఇంచార్జ్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఆగస్టు 31వ తేదీన వినాయక చవితి వేడుకల్లో భాగంగా తాను పనిచేస్తున్న సైటు ఆవరణలో ఏర్పాటు చేసిన గణనా థుడి పూజల్లో పాల్గొన్నాడు. పూజల అనంతరం అక్కడే భోజ నం చేసి మద్యాహ్నం 2.45 గంటలకు కొండాపూర్‌లోని ఇంటికి తన ద్విచక్రవాహనం యాక్టివా మీద బయలుదేరాడు. ఈక్రమంలో గచ్చిబౌలి స్టేడియం దాటిన తరువాత మజీద్‌బండకు వెళ్లేందుకు మలుపు తీసుకుంటుండగా, అదే సమయంలో గచ్చిబౌలి నుంచి బిహెచ్‌ఈఎల్ వైపు వెళ్తున్న నిస్సాన్ (టిఎస్07 హెచ్‌డబ్ల్యు2755) అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి శ్రీనివాసరావు వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే అతన్ని కొండాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే శ్రీనివాసరావు మృతిచెందినట్లు డాక్టర్లు దృవీకరించారు. సమచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



మృతుడు శ్రీనివాసరావు (ఫైల్)

## భర్తకు దూరంగా ఉంటూ మరొకరితో సహజీవనం..వివాహిత ఆత్మహత్య

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని హైదర్‌గూడలో విషాదం చోటు చేసుకుంది. వివాహిత నాగలతారెడ్డి ఆత్మహత్య చేసుకుంది. సుధీర్ అనే వ్యక్తి తనను మోసం చేశాడని ఆమె సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నది.నాగలతారెడ్డికి కొన్నేండ్ల క్రితం వివాహం కాగా, భర్తకు దూరంటా ఉంటుంది. సుధీర్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఈ మధ్య కాలంలో అతను కూడా ఆమెతో బంధాలు తెంచుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాధితురాలు హైదర్‌గూడలో ఆత్మహత్య చేసుకుంది. సుధీర్ తనను మోసం చేశాడని సూసైడ్ నోట్‌లో నాగలతారెడ్డి పేర్కొన్నది.ఈ ఆత్మహత్య ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కొలువు దీరిన బాలాపూర్ బొజ్జ గణపయ్య

**- తొలి పూజలు చేసిన విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి**



పూజలో పాల్గొన్న సబితారెడ్డికి లడ్డూ ప్రసాదాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే విశేష పేరు ప్రఖ్యాతలు ఉన్న హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్‌లో భక్త జనుల జయ జయ ధ్వానాల మధ్య బొజ్జ గణపయ్య కొలువు దీరాడు. ప్రముఖ పుణ్య క్షేత్రమైన అరుణాచలేశ్వర ఆలయ నమూనాలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించిన లంబోదరునికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తొలి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఉత్సవ సమితి వారు మంత్రిని సన్మానించి ప్రత్యేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అదే విధంగా బాలాపూర్ గణేషునికి స్థానిక బడంగ్‌పేట్ నగర పాలక సంస్థ ప్రథమ పౌరురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సైతం దర్శించుకొని పూజలు చేశారు.

## శేరిలింగంపల్లిలో పేలిన గ్యాస్ సిలిండర్

**ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తుగ్యాస్ సిలెండర్ పేలడంతో ఒకరు దుర్మరణం పాలవగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన శేరిలింగంపల్లినియోజక వర్గంలోని రైల్‌విహార్‌లో చోటుచేసుకుంది. గ్యాస్ సిలెండర్ పేలుడు దాటికి ఇంటిపై కప్పుకూలిపోగా భవనం ధ్వంసమైంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు శిధిలాల నుంచి మృతదేహాన్ని వెలికితీసి క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన లడ్డూరామ్ నాయక్ కుమారుడు అంభాలాల్ నాయక్ (21) శేరిలింగంపల్లి రైల్‌విహార్లఓని ప్లాట్‌నంబర్ 48లో నివాసముంటూ స్థానికంగా బాదంమిల్ క్షేక్, ఐస్‌క్రీమ్‌లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా అంభలా నాయక్‌తో పాటుగానే మరో ఇద్దరు వ్యక్తులు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దేవ్‌కిషన్ కుమారుడు రాహుల్ శర్మ (21)కైలాష్‌చందర్ కుమారుడు ప్రకాశ్ (23),నారాయణ్ లాల్‌లు కూడా ఆయనతో ఆ భవనంలోనే బాదం మిల్క్షేక్‌లను తయారు చేస్తున్నారు. కాగా గురువారం ఉదయం అకస్మాత్తుగా బాదం మిల్ క్షేక్ తయారు కేంద్రంలో గ్యాస్ సిలెండర్ లీకేజీకి గురవటంతో ఒక్కసారిగా మంటలంటుకుని పెద్దఎత్తున పేలుడు సంబవించింది. దీంతో ఇంటిపైకప్పు కుప్పకూలగా,భవనం ధ్వసమైంది. ఈ సంఘటనకు సంబందించి సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని శిధిలాలకింద విగతజీవిగా పడివున్న అంభాలాల్ మృతదేహాన్ని బయటకు తీశారు. క్షతగాత్రులైన రాహుల్ శర్మ, ప్రకాశ్‌లను చికిత్సనిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు అంబాలాల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భవనాల్లో భద్రత ఏది?

**- చోద్యం చూస్తున్న పాలకులు, అధికారులు**

**గోషామహల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని రిలయన్స్ స్పోర్ట్‌షాపుకు చెందిన గోదాంలోగురువారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఎ లాంటి ప్రాణ నష్టం జరగనప్పటికి లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగింది. దట్టమైన పొగతో తీవ్ర ఇద్దరు మహిళలను,ఇద్దరు వ్యక్తులను అగ్నిమాపక, పోలీసులు రంగంలోకి దిగి వారి ప్రాణాలను కాపాడారు. ఈ సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు,అగ్నిమాపక దళం అధికారులు తెలిపి న వివరాల ప్రకారం...బజార్‌ఘాట్ ప్రాంతానికి చెందిన జమీల్ బ్యాంక్‌స్ట్రీట్‌లో స్పోర్ట్స్‌కు సంబంధించిన వస్తువులను అమ్మకాలు చేస్తుంటారు. అదే కాంప్లెక్స్‌లో మూడవ అంతస్థులో స్పోర్ట్స్‌కు సంబంధించిన క్రీడాపరికరాలకు సంబందించిన గోదాం ఉందన్నారు. మూడవ అంతస్థులోని గోదాంలో మధ్యాహ్న సమయంలో మంటలు అంటుకుని పొగలు రావడం గమనించారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. సకాలంలో పోలీసులు, అగ్నిమాపక దళం, అధికారులు రంగంలోకి దిగి రెండు ఫైరింజన్లతో మంటలను ఆర్పివేశారు. మంటలను ఆర్పివేసేందుకు సుమారు మూడుగంటల సమయం పట్టిందని అధికారులు, పోలీసులు తెలిపారు. అగ్నిప్రమాద విషయం తెలుసుకున్న సుల్తాన్‌బజార్ ఎసిపి దేవేందర్, అగ్నిమాపక దళా అధికారి ప్రవీణ్‌కుమార్, సుల్తాన్‌బజార్ సిఐ పద్మలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న నవనీతా, ప్రియా, యూసుఫ్, అలీబేగ్‌లను కాపాడి సురక్షితంగా బయటకు పంపారు. సుల్తాన్‌బజార్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**సవరణ ఎప్పుడు ? :** ఫైర్ సేఫ్టీ 1999 చట్ట ప్రకారం జిహెచ్‌ఎంసికి అగ్నిమాపక, నియంత్రణ ఏర్పాట్లు భవనాలపై నేరుగా చర్యలు తీసుకునే అవకాశంలేదని తెలిసింది. నోటిసుల జారీ అక్యుపెన్సీ సర్టిఫికెట్‌జారీ చేయకుండా నిలిపివేయడం వీరి పరిధిలో ఉంది. ఇప్పటి వరకు ప్రభుత్వం దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో ఆయా విభాగాలకు తూతుమం త్రంగా భవన యాజమానులకు నోటిసులు జారీ చేయడం అటు తరువాత ఎలాంటి చర్యలు తీసుకోరు.



మంటలంటుకుని పొగలు వస్తున్న దృశ్యం

## సాగర్‌లోనే నిమర్జనం

**ప్రభుత్వ అధికారులు అందరూ సహకరించాలి**

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం చేస్తున్నట్లుగానే ఈ ఏడాది కూడా సాగర్‌లోనే విగ్రహాల నిమర్జనం కొనసాగిస్తామని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్పష్టం చేశారు. గురువారం కవాడిగూడ డివిజన్‌లోని బండమైసమ్మ కమ్యూనిటీహాల్ నందు వివిధ శాఖాధికారులతో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలు, నిమర్జనం ఏర్పాట్లు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నవరాత్రులలో భాగంగా జరిగే అన్నదాన కార్యక్రమంకు ఉచితంగా మంచినీటి సరఫరా అందించాలని, డ్రైనేజి మరమ్మత్తులు చేయించాలని వాటర్ వర్క్స్ జీఎం శ్రీధర్‌రెడ్డిని కోరారు. నియోజకవర్గంలో పలుచోట్ల చెట్ల కొమ్మలు అడ్డు వస్తున్నాయని వాటని తొలగించాలని హార్టీకల్చర్ అధికారులు ఎస్.అనిల్‌కుమార్, జె.వెంకటేష్‌లకు సూచించారు. అదేవిధంగా తాత్కాలికంగా కొన్ని ప్రాంతాలలో ప్రత్యేక లైట్లు పెట్టించాలని, రోడ్డు గుంటలు ఉన్న చోట పాచ్‌వర్స్ చేయించాలని, రోడ్లపై చెత్త లేకుండా ఎప్పటికప్పుడు తీయించాలని ఉత్సవ సమితి నాయకులు అధికారులను కోరారు. దీనిపై స్పందించిన జీహెచ్‌ఎంసీ ఏఎంహెచ్ఓ డాక్టర్ మైత్రేయి, డిఈఈ సన్నీ, గీత, జ్యోతిర్మయి, డిప్యూటి ఇంజనీర్ సన్నీ తదితర అధికారులు తప్పకుండా సమస్యలు లేకుండా నిమర్జనానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్పోరేటర్‌లకు సైతం తెలియచేయకుండా బేబీ పాండ్స్ ఎందుకు ఏర్పాటుచేస్తున్నారని అధికారులను ప్రశ్నించగా వినాయక్‌సాగర్‌లో నిమర్జనానికి అనుమతి లేదని, ప్రతి డివిజన్‌లో వినాయక నిమర్జనానికి కావల్సిన బేబీ పాండ్స్‌ను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. దీనిపై ఉత్సవ సమితి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితులలో వినాయక్‌సాగర్‌లోనే వినాయక విగ్రహాలు నిమర్జనం అవుతాయని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పావని, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నాయకులు రాజుపూస, పరిమళకుమార్, నవీన్‌గౌడ్, వెంకటేష్, మహేందర్‌బాబు, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, కలకోట అరుణ్, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఐకమత్యంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకుందాం
### - మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరం కలిసి, మెలసి ఐకమత్యంగా గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. వినాయకచవి తి పండుగ సందర్భంగా ముషీరాబాద్ చౌరస్తాలో ఉన్న శక్తి గణపతి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ మన నగరంలో పెద్ద ఎత్తున తొమ్మిదిరోజుల పాటు ఘనంగా జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది వినాయక నవరాత్రులని గుర్తు చేశారు. ఏ పూజ చేసినా ముందుగా వినాయకుడినే పూజిస్తారని, అటువంటి వినాయకుడు ఎటువంటి విఘ్నాలు లేకుండా, ప్రజలందరూ ఆనందంగా ఉండేలా చూడాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగా శ్రీనివాస్ యాదవ్, కృష్ణగౌడ్, లింగం గుప్తా, పి.శ్రీనివాస్ యాదవ్, పీటర్, వాజిద్‌హుస్సేన్, పాశం అనిల్ యాదవ్, ఓంప్రకాష్, విగ్రహదాత శివ పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న అంజన్‌కుమార్‌యాదవ్

## సీఎంఆర్ ఫండ్ ద్వారా పేదలకు ఎంతో మేలు
### - ప్రభుత్వవిప్ గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** సీఎంఆర్ ఫండ్ ద్వారా ఎంతోమంది నిరుపేదలకు లాభం చేపడుతుందని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకు ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది పేదలకు లాభం జరిగిందన్నారు. ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని గాంధీ పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమతలేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న అరికెపూడి గాంధీ

## చిన్నారులు పాఠశాలకు వెళితే సురక్షితంగా ఉంటారు
### - జిల్లా విద్యాధికారి విజయకుమారి

**అల్వాల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** సేవ్ ద చిల్డ్రన్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మురియు మేడ్చెల్ మల్కాజిగిరి విద్యాశాఖలు ఆద్వర్యంలో కౌకూర్ పాఠశాలలో సేఫ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమం జరిగింది. జిల్లా విద్యాధికారి విజయకుమారి ముఖ్య అతిధిగా విచ్చేశారు. అంతకు ముందు ఆమె ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విజయకు మారి మాట్లాడుతూ బడికి వెళ్ళే వయసు ఉన్న పిల్లలు పాఠశాలకు వెళితే కచ్చితంగా సురక్షితంగా ఉన్నట్లే అని వివరించారు. గ్రామ పెద్దలు చిన్నారులు తప్పని సరిగా పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యాబుద్దలు నేర్చుకునే సమయంలో పిల్లలు ఖాళీగా ఉంటే సన్మాన మార్గంలో నడిచే అలవాటు ఉండదని స్పష్టం చేశారు. పాఠశాలలు మాత్రమే వారికి సంరక్షణ ఇవ్వగలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మురళీక్రిష్ణ సేవ్ ద చిల్డ్రన్ ప్రతినిధులు రమాదేవి, శ్రావణి, తారామతి పాల్గొన్నారు.



ర్యాలీలో విద్యార్థులు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నిజాంపేట్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్ ఇందిరమ్మకాలనీ ఫేజ్2లో గురువారం మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, కాలనీ, బస్తీలలో మౌళిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీ కృష్ణ, టీఆర్ఎస్ నాయకులు పద్మప్రసా ద్, సుబ్బారెడ్డి, వెంకటేష్, బట్టమురళి, గాలి శ్రీనివాస్, చందు, లడ్డు, ఇస్మాయిల్, కుమార్, గోపి, గోల్కొండ శ్రీను, బాలరాజు, సుభాషిణి, సురేష్, రమేష్, సుబ్బు, ప్రశాంత్, నాగరాజు, భురాన్, శ్రీకాంత్, బాలయ్య, బాబు,కృష్ణ పాల్గొన్నారు.



కొబ్బరికాయ కొడుతున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

## వీఎన్‌ఆర్‌వీజేఐఈటీలో ఐఈఈఈ అంతర్జాతీయ సమావేశం

**నిజాంపేట్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వీఎన్‌ఆర్‌వీజేఐఈటీకళశాలలో గురు వారం ఐఈఈఈ ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్ అఫినిటీ గ్రూపు రెండు రోజుల అంతర్జాతీయ నాయకత్వ సమావేశాన్ని నిర్వహించింది. తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖల భాస్వామ్యంతో నిర్వహించిన ఇం టర్నేషనల్ లీడర్‌షిప్ సమ్మిట్‌కు దేశ విదేశాల కు చెందిన ఆహుతులు పాల్గొన్నారు. వీఎన్ ఆర్‌వీజేఐఈటీ కళాశాల ఛైయిర్‌గా విద్యా ర్థి పురోగతి డీన్ ఆచార్య డా.పద్మశాయి, ఐఈఈఈ డబ్ల్యూఐఈ ఎజి కమిటీ ఛైయిర్‌గా డా.సిలియా షెహనాజ్, సీబీఐ మాజీ సంయుక్త సంచాలకులు వి.వి లక్ష్మీనారాయణ, సైబర్ క్రైం సూరిండెంట్ ఆఫ్ పోలీస్ ఉక్కలం రామ్మోహన్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో నవకల్పన-సమారంభకత, నాయకత్వం-సాధికారత, ఉద్భవ సాంకేతికత, మానవీయత తదితర అంశాలపై సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిధులు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఐఈఈఈ హైదరాబాద్ శాఖ డబ్ల్యూఐ ఈ ఎజి వైస్ ఛైయిర్‌గా డా.ఎస్ హరివర్ధగిని, వై.విజయలతా రెడ్డి, రమాలత మారిముత్తు, ఎన్.వెంకటేష్, వివిధ రంగాలకుచెందిన మహిళలు, పురుషులు, విద్యార్థులు పాల్గొన్నారు.




వేదికపై సమావేశమైన అతిధులు

## అత్యధికంగా పాల్గొన్నందుకు ఆప్టమ్‌కు మారథాన్ ట్రోఫీ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ఉద్యగులకు జీవనవిధానం ప్రధాన అంశంగా చేయడం కొరకు అవగాహన పెంచడంలో భాగంగా ఆగస్టు 27, 28 తేదీల్లో జరిగిన హైదరాబాద్ మారథాన్ రన్‌లో 800 ఆప్టమ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఇందులో 680మంది పురుషులు, 120మంది మహిళలు ఉన్నారు. ఇందులో 500లకంటే ఎక్కువ మంది ఉద్యోగులు 5కెరన్, ఆఫ్ మారథాన్‌లో పాల్గొనగా.. 200మంది ఉద్యోగులు 10కెరన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆప్టమ్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ పూజా భగత్ మాట్లాడుతూ ఉద్యో గులందరూ చురుకైన ఆరోగ్యకరమైన జీవనశై లి, మనస్సు,శరీరం, ఆత్మను అనుసరించమని ప్రోత్స హించడానికి మారథాన్ గొప్ప వరమన్నారు. ఉద్యోగులను ఎలవేళలా ఈరకమైన కార్యక్రమాలకు ప్రోత్సహిస్తామన్నారు.



మారథాన్ ట్రోఫీతో ఉద్యోగులు

## పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తాం

**తార్నాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఒక్క సారి అవకాశం ఇస్తేదీర్గకాలికంగా పెండింగ్‌లో ఉన్న అధ్యాపకులు సమస్యలను పరిష్కరిస్తామని ఔటా అధ్యక్షురాలిగా పోటీలో ఉన్న ప్రొ.సూర్యదనుంజయ్ హామినిచ్చారు. ఈ మేరకు ఓ.యూ స్టూడెంట్స్ డిస్కోర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొ. సూర్య ధనుంజయ్ మాట్లాడుతూ మొదటి సారి మహిళా ఔటా అధ్యక్షురాలిగా పోటీ చేస్తున్నానని ఉపాధ్యాయులు ఆశీర్వదించి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఔటా అంటే అధ్యాపకుల సమస్యలు తీర్చేదిగా ఉండాలని కాని ఇక్కడ ఔటానే అధ్యాపకులకు సమస్యగా మారిందన్నారు. ఉపాధ్యక్షులుగా భరిలో ఉన్న ప్రొ. గద్దం మల్లేశం మాట్లాడుతూ ఇన్ని సంత్సరాలుగా అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం మేము అందరం ముందుండి ఔటాను గెలిపించామని కాని ఇంత వరకు వారు చేసిందేమిలేదని ఆరోపించారు. తమ ప్యానెల్‌ను గెలిపిస్తే సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామినిచ్చారు. ఇప్పటికే పలు సమస్యలపై మంత్రి కెటీఆర్, ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షులు బోయిని పల్లి వినోద్‌కుమార్‌ను కలిశామన్నారు. వైస్ ప్రెసిడెంట్ విమన్ ప్రొ. సరస్వతమ్మ రెడ్డి, జనరల్ సెక్రటరీ డా. సిహెచ్ శ్రీనివాస్, ప్రొ. కె. శశికాంత్ కులకర్ణి పాల్గొన్నారు.

## ప్రజలు సంతోషంగా జీవించాలి : మంత్రి తలసాని

**అడ్డగుట్ట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రజలు ఎల్లప్పుడు సంతోషంగా సుఖసంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని, పండుగలు గొప్పగా జరుపుకోవాలనేది ప్రభుత్వ ఆలోచన అనేది రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్మిక మంత్రి మల్లారెడ్డి, కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్నలు తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ గణేష్ దేవాలయంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు మంత్రికి పూర్ణ కుంభం, వేద మంత్రాలతో స్వాగత పూజలు జరిపి మంత్రులకు తీర్థప్రసాదాలను అందజేశారు. దేశంలోనే ప్రత్యేకత కలిగిన గ్రేటర్ హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ దేవాలయం చైర్మన్ జయరాజ్,మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పోరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, జిహెచ్‌ఎంసీ మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

## సాగర్‌లోనే నిమజ్జనం
### - పోలీసుల వేధింపులు ఆపాలి

**గోషామహాల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరిం చుకుని భాగ్యనగర్ గణేష్‌ఉత్సవ సమితి ఆద్వర్యంలో సిద్దింబర్‌బజార్‌లోని బహెతిభవన్‌లో వినాయక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈపూజ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, ఉత్సవ సమితి అధ్యక్షులు జి.రాఘవరెడ్డి, నర్సింగ్‌పూరియా, కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, బోయినిదర్శన్, మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం, శ్రీరామ్, సీతారామరాజు, రూబిమిశ్రా, అరుణజ్యోతి, ఉత్సవ సమితి ప్రతినిధులతో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ హిందువులలో వస్తున్న ఐక్యత, ధర్మ రక్షణ కోసం ఉపయోగపడాలని అందుకై ప్రతి హిందువు కంకణ బద్దులై పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం హిందువుల పండుగలపట్ల చిన్నచూపు చూస్తుందన్నారు.మండప నిర్వాహకులను పోలీసులు బెదిరించడం ఎంత వరకు సమంజసమన్నారు.ఈనెల 9వ తేదిన వినాయక సాగర్‌లోనే నిమజ్జన కొనసాగుతుందన్నారు.ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవినూతల శశిధర్, వై.బాబుగురు, నటరాజ్ నమ్‌దారి, బంగారుసుధీర్‌కుమార్, పాల్గొన్నారు



పూజలో పాల్గొన్న గవర్నర్ బండారు దత్తాత్రేయ

## వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో వినాయక చవితి సందర్భంగా వరసిద్ధి వినాయక వ్రతమహోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఆలయం నిర్మాణ కమిటీ చైర్మన్ మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం, ధర్మకర్తలు మురికి గణేష్, డాక్టర్ టి.రామకృష్ణ, రమణ, బాసాని పద్మ, ఆచారి, బుగ్గా లక్ష్మిపతిశర్మ, టి.వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రే ప్రభుత్వ స్థలంలో వెలసిన నిర్మాణం
### స్థానికుల ఫిర్యాదుతో నేలమట్టం చేసిన రెవెన్యూ అధికారులు

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రభుత్వ స్థలంలో కొందరు కబ్జాదారులు రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం చేపట్టగా స్థానికుల ఫిర్యాదు అందుకున్న రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. బాలానగర్ మండలం పరిధి లోని సర్వే నెంబర్ 336 ఆల్విన్‌కాలనీ సెకెండ్ ఫేస్‌కు ఆనుకుని ఉన్న సుమారు వంద గజాల ప్రభుత్వ ఖాళీ స్థలంలో నలుగురు వ్యక్తులు అక్రమ నిర్మాణానికి తెరలేపారు. దొంగ డాక్యుమెంట్లు సృష్టించడంతో పాటు వినాయక చవితి సెలవు దినాన్ని పురస్కరించుకుని ఒక్కరోజులోనే ప్రభుత్వ స్థలంలో గదిని నిర్మించారు. అంతేకాకుండా నమ్మి అమ్మియాలు ముట్టజెప్పి ఎలక్ట్రికల్ అధికరుల నుండి కూడా ఒకరోజులోనే మీటర్ తెచ్చుకుని ఏకంగా కరెంటును కూడా ఏర్పాటు చేసుకున్నారు. కాగా స్థానికంగా కబ్జాదారులు అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు బాలానగర్ మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఫిర్యాదు అందుకున్న బాలానగర్ ఎమ్మార్వో పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్ళారు. జెసిబి సాయంతో అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేసి, ఇందుకు బాధ్యులైన రాజేష, జి.రాములు, దశరథ్, వెంకటయ్యలపై జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. సర్వే నెంబర్ 336లో ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని ఇది పూర్తిగా ప్రభుత్వ స్థలమని ఇలాంటి స్థలంలో అక్రమ నిర్మాణాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హెచ్చరించారు.



అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

## వరసిద్ధి గణేషుడికి సంగీత నృత్యనీరాజనం అద్భుతం

**నాంపల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా జరుగుతున్న గణేష నవరాత్రోత్స వాలను పురస్కారిం చుకొని ప్రజలంతా విశేషంగా భక్తిశ్రద్ధలతో కొలిచే వరసిద్ధి గణేషుడికి సంగీత నృత్యనీ రాజనాలు సమర్పించడం అద్బు తమని నిర్వాహక ఆర్.కె. కళా సాంస్కృతిక ఫాం డేషన్ వ్యవస్థాపక అధ్య క్షుడు డా. రంజిత్‌కుమా ర్‌ను కొనియాడి తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. ఆర్.కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. ఎన్టీఆర్ కళామం దిరంలో చిల్లా రాజశేఖరరెడ్డి సభాధ్యక్షతన, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. రంజిత్ కుమార్ నిర్వహణలో వైభవోపేతంగా జరిగిన వినాయక చవితి పండుగ, ప్రముఖ సినీనటుడు సుమన్ జన్మదినోత్స వా న్ని పురస్క రించుకొని నాట్య గణపతికి నృత్యనీరాజనాలు శీర్షికన శాస్త్రీయ నృత్యప్రదర్శ నలు, స్వర్ణకంకణ మహోత్సవాలకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన శ్రీనివాస గుప్త, విశ్రాంత జడ్జి బూర్గుల మధుసూదన్, సరస్వతీ ఉపాసకుడు దై వజ్ఞశర్మ, విశిష్ట అతిథులు ఎస్.రామచంద్రరావు, నటి పూజిత, నటుడు గౌత మ్‌రాజు, ఆంజనేయులు, లక్ష్మిస్వరాజ్యం, కె.సాయి, గీత, విజయలక్ష్మి తదిత రులతో కలిసి సుమన్ జన్మదిన కేక్‌ను కట్‌చేసి మాట్లాడుతూ నిర్వాహకుడు రంజిత్ ఎన్నో అంశాలతో కొత్తతరహా కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను, సేవామూర్తులను గౌరవించడం అభినందనీయమని, చివరిగా వివిధరం గాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను స్వర్ణకంకణంతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా కళాకారుల భరతనాట్య, కూచిపూడి, పేరిణి నృత్యా లు ఆహుతులను మైమరపించి మంత్రముగ్ధులను చేశాయి.



స్వర్ణకంకణంతో సత్కరిస్తున్న శ్రీనివాసగుప్త, జడ్జి మధుసూదన్, రంజిత్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి



దేవర శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

## దేవర శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంగా కొనసాగుతుండడం, ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి రుచికరమైన బోజనం అందిస్తున్న బోజన వ్యవస్థ ప్రముఖ్ దేవర శ్రీనివాస్‌ను గురువారం కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో అన్నుయాదవ్, నామ యాదగిరి నేత, సుధాకర్, శ్రీకాంత్, సందేశ్, వెంకటేష్, ప్ర భుపూజారి, శ్రీశైలం, తదితరు లున్నారు.

## అశోక్‌సింగ్ సేవలు మరువలేనివి



అశోక్‌సింగ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న మురళీమోహన్‌సింగ్

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ అశోక్‌సింగ్ చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ కాంగ్రెస్ లింగ్విస్టిక్ మైనార్టీసెల్‌యూత్ చైర్మన్ మురళీమెహన్‌సింగ్ అన్నారు. గురువారం చిన్నబజార్ లోఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు వస్త్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## గణపతి మండపాలను సందర్శించిన వీఎస్ఆర్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని బాగ్‌లింగంపల్లి అభ్యుదయ యూత్ క్లబ్ ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని టిఆర్ఎస్ రాష్ట్ర నేత, వీఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బర్కత్‌పురలోని ప్రగతిఫ్రైండ్ అపార్ట్‌మెంట్, అడిక్‌మెంట్‌లోని సందీప్ బృందం ఏర్పాటు చేసిన మండపాలను దర్శించి పూజలు నిర్వహించారు. పెదోళ్ళ గంగారెడ్డి, ధర్మరాజ్‌గౌడ్, పాల్గొన్నారు.

## నిమర్జనానికి అందరూ సహకరించాలి
### సెంట్రల్‌జోన్ డీసీపీ రాజేష్‌చంద్ర



బేబీ పాండ్స్‌ను పర్యవేక్షిస్తున్న డీసీపీ

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** వినాయక విగ్రహాల నిమర్జనం కోసం ఏర్పాటుచేసిన బేబీ పాండ్స్ లోనే విగ్రహాలను నిమర్జనం చేయాలని సెంట్రల్ జోన్ డీసీపీ రాజేష్ చంద్ర సూచించారు. గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బేబీ పాండ్స్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పర్యావరణంకు ఎటువంటి విఘాతం కలుగకుండా, నిమర్జనం ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రమణారెడ్డి, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ట్రాఫిక్ ఏసీపీ మురళి, గాంధీనగర్ సీఐ మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

**నాంపల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలోని బోరబండ హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ల మధ్య రైలుకిందపడి ఒక గుర్తుతెలియని యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన దుర్ఘటన చోటుచేసుకుంది. జీఆర్‌పి హెచ్‌కానిస్టేబుల్ మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం బోరబండ హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్లు నంబరు 171/18-22 వద్ద అప్‌లైన్ పట్టాల మధ్య ఒక గుర్తుతెలియని యువకుడు వేగంగా వస్తున్న రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

మృతుడు వయస్సు 30-35 సంవత్సరాలు. ఎత్తు 5.6 అడుగులు. నల్లజుట్టు, కోలముఖం. కుడిభుజంమీద సూర్యుడి పచ్చబొట్టు ఉంది. మృతుడు గులాబిరంగు గుండ్రనినెక్ టీషర్టు, ఆకుపచ్చ నీలంరంగు హాఫ్ బనియన్, చేతివేలుకు వెండి ఉంగరం ధరించి ఉన్నాడు. పంచనామా అనంతరం మృతుడు శవాన్ని ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచిన ట్లు, మృతుడు సంబంధీకులు పూర్తి వివరాలకు నాంపల్లి జీఆర్‌పి పోలీసుస్టేషన్ నంబరు 040-2320 2238, ఇన్స్‌పెక్టర్ 944062751 5 లేదా హెడ్‌కానిస్టేబుల్ ముర ళీకృష్ణ మొబైల్ నంబ రు 9866357238లో సంప్రదించ వచ్చునని తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు సీఎం కేసీఆర్

**పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే వివేకానంద్ కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతన ఆసరా ఫించన్ పంపిణీ కార్యక్ర మాన్ని గురువారం ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. కొంపల్లి ము న్సిపాలిటీకి చెందిన 473మందికి ఆసరా ఫించన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో 39.35లక్షల మందికి ప్రతి నెల ఆసరా ఫించన్లు అందుతున్నాయన్నారు. వృద్ధులు, విక లాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ, నేత,గీత కార్మికులు, ఫైలేరియా,బోధకాలు, హెచ్ఐవీ రోగులకు తదితరులకు ఫించన్లు ఇ స్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమం లోకొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, స్థానిక కమిషనర్ రఘు, కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, మహిళలు, లబ్ధిదారులుపాల్గొన్నారు.



ఫించన్ కార్డులను అందజేస్తున్న కెపి వివేకానంద్

## నిత్యవసర సరుకుల పంపిణీ

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** అనాధశ్రయంలో బాలికలను అన్ని విధాల ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సేన్సే షనల్ ఫెడరేషన్ ముందుకు వచ్చింది. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనాధ బాలికలకు నిత్యవసర సరుకులను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారు అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిదులు జిల్లాగ వర్నర్ కమల్ కిషోర్‌వైస్ గవర్నర్ రాజేంద్రప్రసాద్, అడిషనల్ గ్యాట్ చైర్మన్ పి. శ్రీనివాసులు, జోనల్ చైర్మన్ హర్భిందర్ సింగ్, అమిత్‌శర్మ, అధ్యక్షులు శంకర్‌రావు, బాబురావు జి. నిర్మల పాల్గొన్నారు.



కాచిగూడ డివిజన్ లింగంపల్లిలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బర్కత్‌పురలోని గణేష్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న జిహెచ్‌ఎంసి మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు

## తాము ఏ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు
### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం : ప్రొ. మనోహార్

**తార్నాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** తాము ఏ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని ఔటా అధ్యక్షుడుగా పోటీలో ఉన్న ప్రస్తుత అధ్యక్షులు ప్రొ. మనోహార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ.యూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఔటా అధ్యక్షులు ప్రొ. మనోహార్ మాట్లాడుతూ తమ ప్రత్యర్థులు వారు గెలిచేందుకు వివిద రకాలుగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. తాము ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వంతో సమస్యల ను పరిష్కరించుకుంటామని చెప్పారు. పది సంవత్సరాలుగా అద్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఔటాలో అడ్మినిస్ట్రేషన్ చేసే చర్యలను ప్రశ్నించే వారు కావాలన్నారు. తమను గెలిపిస్తే సీపీఎస్‌ను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఏడవ వేతన సంఘం బకాలయిలను వచ్చేవిదంగా, పదవి విరమణ పెంపుకు కృషి చేస్తామని చెప్పారు. అధ్యాపకుల భర్తీకి, వర్సిటీ భుముల రక్షణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోటీలో బరిలో ఉన్న ప్రొఫెసర్లు ఎ. కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ కె.సురెందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎస్. శ్రీను నాయక్, డా. గంగాధర్ రెడ్డి, కోషాదికారిగా బరిలో ఉన్న డా. పి. శంకర్, డా. ఎస్. కవితాదేవి తో పాటు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఔటా అధ్యక్షులు బి. మనోహార్ ప్యానెల్

## సనతాన ధర్మాన్ని పరిరక్షించడంలో మనోహార్‌రావు కృషి అభినందనీయం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** గొప్ప మావనతామూ ర్తి పివి.మనోహరరావు అని విశ్రాంత హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ భవానీప్ర సాద్ అన్నారు. చిక్క డపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కమలా కర చారిటబుల్ ట్రస్ట్, కమలాకర లలిత కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సర్వార్థసంక్షేమ సమితి అ ధినేత, మాజీ ప్రధానీ పీవీ.నరసింహారావు సోదరుడు పాములపర్తి సరస్వతి మనోహరరావు దంపతులకు 'ఉత్తమోత్తమ ఆదర్శ దంపతులు' పురస్కార ప్రదానోత్స వ కార్యక్రమం ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు సురభీవా ణిదేవి, ధర్మప్రచారకులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, చారిత్రక నవలాచక్రర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ ఎ.అనంతలక్ష్మి, ఎన్టీఆర్ కళారత్న పురస్కారగ్రహీత చింతలపూడి త్రినాథరావు, నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీకమలాకర్, అధ్యక్షురాలు జి.కృష్ణవేణి, పీవీ.మనోహార్‌రావు కుమారుడు పి.వి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మికవేత్త వేత్తగా, సంఘసేవకులుగా మూర్తీభవించిన గొప్ప మానవతామూర్తి పీవీ.మనోహారరావు అని జస్టిస్ భవానీ ప్రసాద్ అన్నారు. సర్వార్థ సంక్షేమ సమితిని ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా సనాతన ధర్మాన్ని పరిరక్షించడంతో పాటు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాల ను పరి ఢవిల్లాలనే ఆశయంతో ఎంతో గొప్ప సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినం దనీయమన్నారు.



పీవీ.మనోహారావు దంపతులను సత్కరిస్తున్న జస్టిస్ భవానీప్రసాద్, చిత్రంలో ఎమ్మెల్సీ సురభివాణిదేవి

## ఉప్పల్‌లో మాస్ క్లీనింగ్ డ్రైవ్ : ఎమ్మెల్యే బేతి



మాస్‌క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, డిసి అరుణకుమారి

**ఉప్పల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లో మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నాగోల్ డంపింగ్ యార్డు వద్ద రాంకీ సంస్థఆధ్వర్యంలో చేపట్టిన మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి మాట్లాడుతూ రాంకీసంస్థ ఆధ్వర్యంలో ఖాళీస్థలాలలో చెత్తాచెదారం సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు తెలిపారు. డిసి అరుణకుమారి, శానిటేషన్ డిఇ చందన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు రాంకీ చెత్త సేకరణ చేస్తుందని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి గ్రూపునకు రెండు బిన్స్ అందజేసి చెత్త సేకరణ చేస్తారని తెలిపారు. సంస్థ ప్రతినిధులు సుధాకర్, గోపీ, దిలిప్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### చైర్మన్‌గా ఉపేందర్‌రెడ్డి, అధ్యక్షునిగా గట్ల రవీంద్ర



నూతనంగా ఎన్నికైన గణేష్ నిమజ్జన ఉత్సవ కార్యవర్గ సభ్యులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. యేటా కొత్తపేట పివిటి మార్కెట్ వద్ద భారీగా గణేష్ నిమజ్జనానికి తరలి వెళ్లే గణనాధులకు స్వాగత కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. చైర్మన్‌గా చిలుక ఉపేందర్‌రెడ్డి, అధ్యక్షునిగా ఫౌండర్ అధ్యక్షుడు గట్ల రవీంద్ర(హైటెక్ రామ్), ముఖ్యసలహాదారులుగా ఎన్.ధనరాజ్‌గౌడ్, ఏవి.రావు, పి.ఆనంద్‌కుమార్, సురేంద్రకుమార్, పి.కృష్ణారెడ్డి, పి.వినోద్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా రమేష్‌నేత, కోశాధికారి రాళ్లబండి హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా మురళి, చౌకీ సుమన్, శేఖర్‌ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్ స్టైల్, తిలక్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాఘవేంద్ర, సైదులు, నగేష్‌నేత, జ్ఞానేశ్వర్‌యాదవ్, రామకృష్ణ, జాయింట్ సెక్రటరీలుగా సాయి, శ్రవణ్, శ్రీశైలం, సంతోష్, విప్లవ్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్, అధ్యక్షుడు మాట్లాడుతూ స్వాగత వేదిక వద్ద మంచినీళ్లు, ప్రసాదాలు అందజేస్తామని భక్తులు సహకరించాలని కోరారు.

## అక్రమంగా నిర్మించిన షటర్‌ను తొలగించాలి



దేవాలయానికి ఆనుకొని నిర్మించిన షటర్ దృశ్యం

**మలక్‌పేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మలక్‌పేట శ్రీ పోచమ్మ దేవాలయానికి వచ్చే భక్తుల వాహనాలు నిలుపకుండా అదే స్థలంలో కుండల వ్యాపారం చేస్తుండడంతోపాటు ఆలయానికి ఆనుకొని షటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తక్షణమే వాటిని తొలగించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు పి.టి. శంకర్‌ముదిరాజ్, తులసి సురేష్‌కుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మలక్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొద్ది రోజుల క్రితం టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కనీస సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత : కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ తదితరులు

**సైదాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. రెవిన్యూ బోర్డు కాలనీలో ధ్వంసమైన మ్యాన్‌హోల్ కవర్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసే పనులను పర్యవేక్షించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో యుజిడి, త్రాగునీరు, రోడ్లు వంటి మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ బన్సిలాల్, ఎఇ వెంకన్న, రామరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వార ఎంతో నిరుపేదలకు మేలు : డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఆమె గురువారం చెక్కులను పంపిణి చేశారు. సీఎం పెద్ద మనసుతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార ఆదుకుంటున్నారని ఆమె చెప్పారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా బాలాపూర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### తొలి పూజ చేసిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలాల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధమైన బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలేశ్వరస్వామి ఆలయనమూనాలో ఏర్పాటుచేసిన మండపంలో వినాయక చవితి సందర్భంగా బొజ్జ గణపయ్య కొలువు దీరాడు. పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకుడు కౌశిక్‌రెడ్డితో కలిసి గణేష్ మంపడాన్ని సందర్శించి విఘ్నేశ్వరునికి తొలి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యం



బాలాపూర్ గణేషునికి తొలిపూజ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



పూజలు చేస్తున్న మేయర్ పారిజాత దంపతులు, కొలన్ శంకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి

లో పూజారులు సబితారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి గణేషుని పూజలు జరిపించారు. ఈ పూజా కార్యక్రమంలో కళ్లెం లక్ష్మారెడ్డి, గుండోజు రఘునందనాచారి, చిగిరింత పెద్ద నర్సింహారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, పెద్దబావి ఆనంద్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

**బాలాపూర్ గణనాథుడికి మేయర్ పారిజాత దంపతుల పూజలు...** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలాపూర్‌లోని గణనాధునికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు, టిపిసిసి కార్యదర్శి వంగేటి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీచైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, బండ్లగూడ సొసైటీ వైస్ చైర్మన్ కొలన్ తిరుపతిరెడ్డిలతో పాటు టేకుల శశిధర్‌రెడ్డి, పన్నాల రాజేందర్‌రెడ్డి, టేకుల సుధాకర్‌రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

## భక్తులను ఆకట్టుకుంటున్న గణనాథుడు



పూజలు నిర్వహిస్తున్న లక్ష్మీప్రసన్న తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సాహెబ్ నగర్‌లో శ్రీరాం గణేష్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు ముద్దగౌని జగన్‌గౌడ్, ముద్దగౌని సతీష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 23 అడుగుల భారీగణనాథుడు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. ఈ సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 38 సంవత్సరాలుగా సాహెబ్ నగర్‌లో విభిన్న రూపాలలో గణనాథుడి విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సంవత్సరం గణపతి, షిర్డీసాయిబాబాలతో కూడిన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## మండపాలలో కొలువు తీరిన గణనాథులు

**తుర్కయాంజాల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** వినాయక చవితి నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎవర్ గ్రీన్ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాథుడు కొలువుదీరాడు. వేద పండితులు సూచించిన శుభ ముహూర్తానికి భక్తులు పూజలు చేసి మండపంలో ప్రతిష్ఠించారు. దీంతో తుర్కయంజాల్ పట్టణంలోని ప్రధాన రహదారులపై సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో కార్తీక్, ధర్మకన్నా, సందనంద్, సూర్యతేజ, వినోద్, రాజు, బలరాం, నరేష్, లడ్డు, అఖిల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ మండలంలో కనుల పండువగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** లడ్డూ వేలాల్లో విశేష ప్రాచుర్యం ఉన్న బాలాపూర్‌మండలంలో బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాలాపూర్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ, నాదర్‌గుల్, జిల్లెలగూడ, మీర్‌పేట్, గుర్రంగూడ, జల్‌పల్లి, మామిడిపల్లి, పహాడీషరీఫ్, మల్లాపూర్, సుల్తాన్‌పూర్ తదితర గ్రామాల్లో తొమ్మిది రోజుల పూజలకు లంబోదరులు కొలువు దీరారు.

## ఆకట్టుకున్న వినాయన విజయం హరికథ

**వనస్థలిపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** వనస్థలిపురం భక్త సమాజం, శ్రీ గణేష్ ఆలయ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ మదజ్జాడ ఆదిబట్ల నారాయణదాసు 159వ జయంతిని పురస్కరించుకుని గణేష్ ఆలయ కళా వేదికపై నిర్వహించిన వినాయక విజయం హరికథా కార్యక్రమం నాటక ప్రియులను ఆకుట్టుకుంది. లక్ష్మీనారాయణ భాగవతార్‌చే నిర్వహించిన ఈ హరికథా కార్యక్రమాన్ని బిఎన్‌రెడ్డినగర్‌డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ కె.లక్ష్మయ్యలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పివికె సోమయాజులు, సిహెచ్‌విఆర్‌కె మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**హయత్‌నగర్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** గణేష్‌నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని హయత్‌నగర్ డివిజన్‌తో పాటు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని ఆయాకాలనీలలో ఏకదంతుడి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తులు విశేష పూజలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చాలా ప్రాంతాల్లో మట్టిగణపతులను ప్రతిష్ఠించి పూజలను కొనసాగిస్తున్నారు. లక్ష్మారెడ్డిపాలెం సాయికుటీర్‌లో 5 అడుగుల మట్టి గణపతిని ప్రతిష్ఠించిన కాలనీవాసులు పూజలు నిర్వహించారు. పూజలకు కౌన్సిలర్ చల్లూరి మురళీదీర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ... కాలుష్య నివారణకోసం కాలనీవాసులు తమవంతుగా మట్టి గణపతిని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణనాధుడికి పూజలు

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక్‌నగర్ డివిజన్ శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో గణపతి నవరాత్రులను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ కార్యదర్శి బగ్గ ఉపేందర్‌లు మాట్లాడుతూ రెండేళ్ల తరువాత వచ్చిన గణపతి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామన్నారు. విగ్రహదాత వెంకట్‌రెడ్డి గణపతికి తొలి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో గవ్వల యాదగిరి, గ్యారల రమేష్, వెంకటేష్ చారి, రొయ్యల క్రిష్ణ, ఆకుల ప్రభాకర, సింగం వెంకటేష్, వెంకటేష్ శ్యామల, మెతుకు ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్ముల్ మదర్ డెయిరీ డైరెక్టర్ల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

### 19 నుంచి నామినేషన్ల దాఖలు ప్రకియ ప్రారంభం... 27న ఎస్.వి.కన్వెన్షన్‌లో పోలింగ్

**హయత్‌నగర్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** నార్ముల్ మదర్‌డెయిరీలో ఈ నెలాఖరున ఖాళీ కానున్న 3 పాలకవర్గ సభ్యుల స్థానాలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారి హనుమంతరావు గురువారం హయత్‌నగర్ లోని మదర్‌డెయిరీ కార్యాలయంలో విడుదల చేశారు. ప్రస్తుత పాలకవర్గంలో గంగుల కృష్ణారెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, కాయతి వెంకట్‌రెడ్డిల పదవీకాలం సెప్టెంబరు 30తో పూర్తవనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈనెల 15 నుంచి నామినేషన్‌పత్రాలు అభ్యర్థులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. 19, 20, 21వ తేదీలలో నామినేషన్ పత్రాలు స్వీకరణ, 22న నామినేషన్ పత్రాల పరిశీలన, 23న నామినేషన్ పత్రాల ఉపసంహరణ, 23న సాయంత్రం 5 గంటల తరువాత ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని తెలిపారు. 27న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హయత్‌నగర్‌లోని ఎస్.వి.కన్వెన్షన్ హాల్‌లో డైరెక్టర్ల స్థానాలకు పోలింగ్ జరుగుతుందని, 2గంటలకు ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు ప్రకటించబయతాయని ఎన్నికల అధికారి వివరించారు. డైరెక్టర్ స్థానాల ఎన్నిక ఏకగ్రీవమైతే 23న సాయంత్రం 6 గంటలకు మదర్ డెయిరీ బోర్డు హాలులో ఎన్నికల అధికారి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను ఎన్నుకుంటారని, ఏకగ్రీవం కానిపక్షంలో 27న పోలింగ్ పూర్తయిన తరువాత ఎస్.వి.కన్వెన్షన్ హాలులో పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను ఎన్నుకుంటారని ఎన్నికల అధికారి వివరించారు.

## మీర్‌పేట్‌లో నిమజ్జన ఏర్పాట్లపై ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టి



మంత్రాల చెరువు కట్టపై ఏర్పాట్లు పరిశీలిస్తున్న మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కమీషనర్ నాగేశ్వర్‌రావు తదితరులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో మీర్‌పేట్ కార్పొరేషన్‌లో విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో గురువారం మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీమేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇ గోపినాథ్, కృష్ణమోహన్, ఎఇ శ్రీనివాస్, ఎస్ఐ ఉదయ్ భాస్కర్, మీర్‌పేట్ కార్పొరేషన్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు, కార్పొరేటర్ పస్నూరి బిక్షపతిచారి, ధరంకార్ జ్యోతి కిశోర్, కోడూరు సోమేశ్వర్, వలభోజు గోపినాథ్, జగన్ ముదిరాజ్, కాశీరాం యాదవ్ తదితరులు మీర్‌పేట్ మంత్రాలచెరువుకట్ట వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన పనులపై వారు చర్చించారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకుల పూజలు



రేవంత్‌రెడ్డితో కలిసి పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గణేషుని పూజకు మహేశ్వరం నియోజకవర్గంనుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శులు యెల్మేటి అమరేందర్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, సేనావత్ బాలునాయక్, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలతో పాటు పలువురు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డిని వారు సన్మానించి బాలాపూర్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ, నాదర్‌గుల్‌లలో జరిగే గణేషుని పూజలకు హాజరుకావాలని కోరారు.

## ఘనంగా వాడవాడలా గణనాథుల ప్రతిష్ట



చైతన్యనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భూపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా వాడవాడలా ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి గణనాథుడిని ప్రతిష్ఠించారు. గత రెండేళ్లుగా కరోనా భయంతో వినాయక మండపాలు తక్కువగా ఏర్పాటు చేసినప్పటికీ ఈసారి కరోనా భయం అంతగా లేకపోవడంతో చాలా చోట్ల ప్రతిష్ఠించారు.

## తరుగు తీయవద్దు : చైర్మన్ అనితానాయక్



వ్యాపారస్తులతో చర్చిస్తున్న ఛైర్‌పర్సన్ అనితానాయక్

**మలక్‌పేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మిర్చి బస్తా 40 కిలోలు ఉన్న వాటికి తరుగు లేకుండా ఖరీదు కట్టివ్వాలని నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అనితానాయక్ పేర్కొన్నారు. మలక్‌పేట మార్కెట్ కార్యాలయంలో సరుకు కొనుగోలుదారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. కొనుగోలుదారులకు పలుసూచనలు చేసారు. గతంలో 40 కిలోల బస్తాకు తరుగు 2 కిలోలనుండి 3 కిలోలవరకు తరుగు తీసేవారని ఇప్పటినుండి తరుగు లేకుండా ఖరీదు కట్టివ్వాలని సూచించారు. 40 కిలోలకు పైబడిన బస్తాకు కిలోన్నర తరుగు తీయాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన వ్యాపారస్తులు వారం రోజులు గడువు కావాలన్నారని తెలిపారు. సమావేశంలో ఎస్‌జిఎస్ దామోదర్, గ్రేడ్ 3 కార్యదర్శి రవీందర్‌రెడ్డి, అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్, తూర్పు వెంకటరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో కొలువుదీరిన గణనాధులు

**ఉప్పల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గణనాధుల విగ్రహాలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్,హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లోని వీధులు, కాలనీ కమ్యూనిటిహాల్స్, బస్తీలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, టిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, జెల్లి మోహన్, గుడి మధుసూధన్‌రెడ్డి, అన్య బాలకృష్ణ, ఉత్సవ సమితి అధ్యక్షుడు బాషపల్లి నిరంజన్‌చారి, రాంరెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామంతాపూర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

వద్ద కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించారు. ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఉన్న వినాయక మండపం వద్ద ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్, అధ్యక్షుడు బాషపల్లి నిరంజన్‌చారి, తదితరులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా పలు ప్రాంతాల్లో వీధులు రంగు రంగుల వీధిదీపాలతో వెలిగిపోతున్నాయి. సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు మండపాల వద్ద పూజలు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ పోలీసులు మండపాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## త్వరలో సీసీ కెమెరాల ఏర్పాటు: ఎమ్మెల్యే

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** త్వరలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్‌తో ఎమ్మెల్యే సీసీ కెమెరాలకు సంబంధించి చర్చ జరిపారు. నియోజకవర్గంలో సిసి కెమెరాల ఏర్పాటు కోసం రూ.7 కోట్ల రూపాయలు చెక్కును డీజీపీ మహేందర్‌రెడ్డికి ఇచ్చామని, ఆ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన కమిషనర్ ఈ విషయమై డీజీపీకి నివేదిక సమర్పించి త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటుకు సంబంధించి టెండర్లను ఆహ్వానిస్తామని, త్వరలో నియోజకవర్గంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు.

## డాక్టర్ చేసిన ఆరోపణలు అవాస్తవం : ఎమ్మెల్యే

**ఉప్పల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** కాప్రా జమ్మిగడ్డ ప్రాధమికఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యుడిని దూషించినట్లు వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం హబ్సిగూడలో విలేకరులతో మాట్లాడుతూ కాప్రా జమ్మిగడ్డలో ఈనెల 19న జరిగిన సంఘటన జరిగితే వారం రోజుల తర్వాత మీడియాలో వెలుగులోకి రావడంవెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. వైద్యుల పట్ల తనకు గౌరవం ఉందని, వైద్య వృత్తి చేసే వారంటే తనకు ఎంతో గౌరవం ఉందన్నారు. కరోనాసమయంలో ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసే వైద్యులను గౌరవించి తోడ్పాటు అందించినట్లు తెలిపారు. కొంతమంది వైద్యులు చేసే అసత్య ఆరోపణలు నమ్మవద్దని, ప్రజలు వాస్తవాలు తెలుసు కోవాలని సూచించారు.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**మలక్‌పేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మలక్‌పేట గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఓల్డ్ మలక్‌పేట సాయిగణేష్ భవన్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహంవద్ద ఉత్సవాల కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌకి రాజు, రేవంత్, రాజేష్‌పటేల్, గోమాత నవీన్, నర్సింహ్మా, విజయ్ కుమార్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృషి మహిళా సంఘం గణనాథుల పంపిణీ

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** శ్రీ కృషి మహిళా సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను పంపిణీ చేశామని సంఘం ప్రెసిడెంట్ సైకం రేణుకరెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ విద్యుత్‌నగర్‌కాలనీలో మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శశికళ, కొత్తపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి.విజయరంగ, విజయారెడ్డి, జంగయ్య, కుసుమ, జానకి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి మహోత్సవాలు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** హనుమత్ ప్రత్యంగిర సేవా వాహిని వ్యవస్థాపకులు గుండెపుడి శివసుధీర్‌శర్మ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీలో హనుమత్ ప్రత్యంగిర యజ్ఞస్థలిలో వినాయక చవితి మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా 9 రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని శివసుదీర్‌శర్మ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా లక్ష్మిగణపతి హోమం, పంచామృతాభిషేకం, విశేషపూజా కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే నలుగురు మహిళలు మృతి : మంగమ్మ శివకుమార్

**తుర్కయాంజాల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యతవహించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులనిర్లక్ష్యం కారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న నలుగురు మహిళలు మరణించడం చాలా బాధాకరమని, నిర్లక్ష్యం వహించి అమాయక మహిళల ప్రాణాలను తీసిన డాక్టర్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎతున్న ఆందోళన చేపడుతామన్నారు.

## బడంగ్‌పేట్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, లడ్డూ వేలం నిర్వహణలో బాలాపూర్‌తో పోటీ పడే బడంగ్‌పేట్ గ్రామంలో గణేష్ నవరాత్రిఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీ వీరాంజనేయ భక్త సమాజం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు గట్టు మహిపాల్, కార్యవర్గం ఆధ్వర్యంలో గణేషుడిని ప్రతిష్ఠించి తొలి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, భీమిడి జంగారెడ్డి, సామ సంజీవరెడ్డి, కర్రె బల్వంత్, సూర్ణగంటి అర్జున్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి తదితరులు పూజా కార్యక్రమాలు జరిపారు. పూజల్లో రాళ్ళగూడెం బల్వంత్‌రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, పెద్దబావి మహేందర్‌రెడ్డి, చిత్రం శ్రీనివాస్, పుట్టగళ్ళ సంతోష్, నందినేని నరేందర్‌రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.